క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్ మహానగర పరిధిలోని విలీన గ్రామాల్లో ఈ నెల 26న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. రాంపూర్, అయోధ్యపురం, కుమ్మరిగూడెం, రాంపేట, తరాలపల్లి, కడిపికొండ గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ఎలుకుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో

ఎలుకుర్తి విద్యుత్ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేస్తున్నందున నారాయణగిరి సెక్షన్ పరిధిలో ఈ నెల 26న విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ హనుమకొండ రూరల్ డీఈ సామ్యానాయక్ తెలిపారు. రైతులకు జరిగిన అంతరాయం మేరకు రాత్రి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. విద్యుత్ వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

యువతికి ఆర్థికసాయం



ఖిలా వరంగల్ : వరంగల్ శివనగర్ భూపేష్‌నగర్‌కు చెందిన తల్లిదండ్రులు లేని ఉప్పల అనూషకు ఆదివారం కరాటే ప్రభాకర్, ఉమా దంపతులు స్పందించి రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. గత ఐదునెలల క్రితం అనారోగ్యంతో అనూష సోదరుడు ఉప్పల అనిల్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గతంలో ఆ యువతి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కరాటే ప్రభాకర్ దంపతులు ముందుకు వచ్చి రూ.25వేలు ఆర్థికసాయం అందజేసి తన సేవాదృక్పదాన్ని చాటుకున్నారు. అందజేసిన వారిలో అజీరా, అరుణ, యాకూబ్, మంజు, సుమ, సౌజన్య, యాకమ్మ, సుమలత, జైతూన్, మహిబూబీ తదితరులు ఉన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి కృషి చేయాలి



మడికొండ : శ్మశానవాటిక అభివృద్ధికి, అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు జేఏసీ అభివృద్ధి కమిటీ కృషి చేయాలని కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ తెలిపారు. మడికొండలోని శ్మశానవాటిక (వైకుంఠదామం) నూతన జేఏసీ అభివృద్ధి కమిటీ ఆదివారం మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పెట్టం సాంబయ్య, ఉపాధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నర్మెట భిక్షపతి, దువ్వ నవీన్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా మహేందర్



హన్మకొండ చౌరస్తా : కాంగ్రెస్ ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా అడ్వకేట్ ఈర మహేందర్ నియమితులైనట్లు ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండలోని విశాల్‌భవన్‌లో నియామక పత్రాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని, డాక్టర్ రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మామునూరు: కబ్జాదారుల వేధింపులకు తాళలేక ఇద్దరు వ్యక్తులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటన ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లిలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఉసిల్ల రాంబాబు, ఉసిల్ల దిలీప్ చెందిన వ్యవసాయ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించాడు. హద్దులు ఏర్పాటు చేస్తుండగా రాంబాబు, దిలీప్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో సదరు వ్యక్తి.. బాధితులపై దాడికి పాల్పడ్డాడు. దీనికి నిరసిస్తూ ఆదివారం వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో దిగారు. అనంతరం కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై రాంబాబు, దిలీప్ మామునూరు పోలీస్‌స్టేషన్‌లో వేర్వేరుగా ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు.

సమ్మేళనానికి తరలిన మహిళలు

ఆత్మకూరు: వరంగల్‌లో ఆదివారం మహిళాశక్తి సమ్మేళన సమితి ఆధ్వర్యంలో జరిగిన మహిళాశక్తి సమ్మేళనానికి మండలకేంద్రం నుంచి మహిళలు తరలివెళ్లారు.

ప్రతిభను గుర్తించేందుకే టోర్నమెంట్లు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- అట్టహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ స్పోర్ట్స్: ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికగా నిలుస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్న మాజీ మంత్రి తక్కళ్లపల్లి పురుషోత్తంరావు తనయుడు రాము స్మారక టోర్నమెంటును ఆదివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు అలవాటుపడి శారీరక వ్యాయామానికి దూరమవుతున్నారని అన్నారు. తద్వారా మానసిక ఆందోళనకు గురై ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారని, అంతేకాకుండా అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. టోర్నమెంటు నిర్వాహకుడు, వరంగల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని ఉదయభానురావు మాట్లాడుతూ రాము మిత్ర మండలి ఆధ్వర్యంలో టోర్నమెంటు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగనున్న పోటీల్లో 50 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, ఇందులో విజేతగా నిలిచిన జట్టుకు రూ.50 వేల నగదు పురస్కారం, రన్నరప్ జట్టుకు రూ.30 వేల నగదు పురస్కారంతో పాటు ట్రోఫీని అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒయాసిస్ విద్యాసంస్థల అధినేత పరంజ్యోతి, వరంగల్ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు అజీజ్‌ఖాన్, రాము కుటుంబ సభ్యులు కరణ్, మనీష్, విక్రమ్ రావు, అక్షిత్, సీనియర్ క్రీడాకారులు జయపాల్, ప్రభాకర్,కుమార్, రమణ, కోచ్‌లు, రెఫరీలు అఫ్జల్, సుమన్, సాగర్, విజయ్ పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే చిత్రాలు నిర్మించాలి



ఇంద్రజిత్ సినీ ప్రొడక్షన్స్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ సీతారాం నాయక్

కాజీపేట : కళాకారుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తులను వెలికితీసి సమాజానికి ఉపయోగపడే లఘు చిత్రాలు, పాటలు, సినిమాలను చిత్రీకరించాలని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. పట్టణంలోని 61వ డివిజన్ తెలంగాణ చౌరస్తాలో ఆదివారం ఇంద్రజిత్ సినీ ప్రొడక్షన్ హౌస్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి సందేశాత్మక చిత్రాలను తీయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాంబయ్య నాయక్, వాన్య అగర్వాల్, దిలీప్ దేవగన్, మోహన్ మద్రిపెల్లి, కిషన్ రాయ్, గడ్డం రాజ్, శ్రవన్, దేవేందర్, వరంగల్ వాలా గణేష్, అనిల్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన రాజయ్య

- జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్

హన్మకొండ: పర్యావరణ పరిరక్షణకు కవి, రచయిత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు నల్లెల రాజయ్య ఎంతో కృషి చేశారని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్ అన్నారు. ఆదివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రాజయ్య సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వై.వి.గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ద్వారా రాజయ్య పరిచయం అయ్యారన్నారు. పచ్చదనం పెంపు కోసం పక్కనే ఉన్న పద్మాక్షి చెరువుకట్టపై అనేక మొక్కలు నాటి సంరక్షించారన్నారు. పర్యావరణ, పచ్చదన ప్రేమికున్ని, సమాజహితుడిని ఇంత త్వరగా కోల్పోవడం బాధాకరన్నారు. వక్తలు మాట్లాడుతూ రాజయ్య మల్లె లాంటి మంచి మనిషని అన్నారు. రామప్ప చారిత్రక కట్టడం కింది నుంచి సొరంగ మార్గాన్ని చేయాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకునే దాకా అనేక పోరాటాల్లో రాజయ్య పాల్గొన్నారని, అందులో విజయం సాధించడంలో ముఖ్య పాత్ర వహించారన్నారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు కె. పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి టి. శ్రవణ్ కుమార్, ఫోరం ఫర్ బెటర్ పుల్లూరు సుధాకర్, సిరాజుద్దీన్, శంకర్‌రావు, డాక్టర్ చంద్రభాను, బిల్ల మహేందర్, మండల పరుశరాములు, డాక్టర్ కె.అనితారెడ్డి, పి.రాజ్‌కుమార్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, జి.నరేష్, కె. దామోదర్, డి.రామానుజం, శ్రీనివాస్, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సదానందానికి ఎంపీ టికెట్ కేటాయించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు, స్థానికులు

వరంగల్: పైడిపల్లి గ్రామవాసి, విద్యుత్ ఇంజనీర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏడీఈ పరికి సదానందానికి కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు టికెట్ కేటాయించాలని పార్టీ జిల్లా నాయకుడు జన్ను అరుణాకర్ అన్నారు. ఆదివారం పైడిపల్లిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన సదానందం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో కష్టపడి చదివి విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగంలోకి చేరి 22 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. విద్యుత్ ఇంజనీర్ల సంఘంలో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గత ఆరేళ్ల నుంచి పనిచేస్తున్నారని ఆయన సేవాభావంతో గ్రామ అభివృద్ధికి పలు సందర్భాల్లో సహకారం అందించారన్నారు. కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ఇంటింటికి వెళ్లి గెలిపించుకుంటామని అన్నారు. సమావేశంలో స్థానికులు ఇ.సుధాకర్, జె.ప్రభాకర్, రత్నాకర్, ఎస్.రాజు, చరణ్, నరేష్, శ్రీను, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

'మెపా' మద్దతు

హన్మకొండ: వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని ఆశిస్తున్న పరికి సదానందానికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని మెపా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సదానందంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత



బాలుడిని అప్పగించిన ఆశ్రమ నిర్వాహకులు

హన్మకొండ కల్చరల్ : తప్పిపోయి వచ్చిన చెవిటి, మూగ బాలుడిని చేరదీసి తల్లిదండ్రులకు నిర్వాహకులు అప్పగించిన ఘటన హన్మకొండ మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ఆదివారం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పదేళ్ల బాలుడు ఏనుగుల బాలు ఈనెల 12న వరంగల్ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు గుర్తించి మల్లికాంబ మనో వికాస కేంద్రానికి అప్పగించారు. ఈ విషయం సోషల్ మీడియాలో చూసిన బాలుడి తల్లిదండ్రులు వరంగల్‌కు రాగా బాలుడిని అప్పగించగా తండ్రి శ్రీనివాస్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులకు బాలుడి తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

సేంద్రియ కర్షనంతో నేలకు మేలు



మహిళల ద్వారా తయారు చేసిన వర్మీ కంపోస్ట్‌ను పరిశీలిస్తున్న కార్ని

శాయంపేట : నిస్సార నేలలకు సేంద్రియ కర్షనం ఎంతో మేలు చేస్తుందని అమెరికాకు చెందిన బీసీఏ ప్రతినిధి కార్ని అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల పరిధి కొత్తగట్టు సింగారం, గంగిరేణిగూడెం గ్రామాల్లో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మహిళలు తయారు చేస్తున్న వర్మీకంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పంటలకు రసాయన ఎరువులు వాడడంతో నేల నిస్సారంగా మారి దిగుబడులు తగ్గి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ప్రజ్వల్ సహకారంతో గ్రామాల్లో మహిళలు తయారు చేస్తున్న వర్మి కంపోస్ట్ వినియోగిస్తే నేలలు సారవంతంగా మారి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్య, డబ్ల్యూడబ్ల్యూఏ అసోసియేట్ డైరెక్టర్ వంశీకృష్ణ, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ రాంమూర్తి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, పీయూ మేనేజర్ ప్రియాంక రెడ్డి పాల్గొన్నారు.

టాటా ఏస్, ట్రాక్టర్ ఢీ.. ఇద్దరికి గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్–నెక్కొండ రహదారిపై నక్కలపెల్లి పెట్రోల్‌బంక్ ఎదుట ఆదివారం తెల్లవారుజామున అదుపు తప్పిన ట్రాక్టర్ టాటా ఏస్ వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో టాటాఏస్ వాహనంలో కాజీపేటకు చెందిన దామెర సుదర్శన్, గుగులతో రమేష్‌కు తీవ్రగాయలయ్యాయి. క్షతగాత్రులు క్యాబిన్‌లో చిక్కుకోగా స్థానికులు స్పందించి రెండు గంటల పాటు గ్యాస్ కట్టర్లతో కట్‌చేసి బయటకు తీశారు. 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించినట్లు తెలిసింది.

వైభవంగా షహీద్ దర్గా ఉత్సవాలు



ఖిలావరంగల్: మధ్యకోటలోని హజ్రత్ చందా షహీద్ దర్గాలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, ఉపాధ్యక్షుడు సయ్యద్ గౌస్, మహ్మద్ జహీద్ ఆధ్వర్యంలో గంధం, ఉర్సు ఉత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ముగిశాయి. దర్గాను ముస్లిం మత గురువులు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతాలకతీతంగా పెద్దఎత్తున భక్తులు దర్గాపై పూలచద్దర్ మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్య అతిథిగా కరీమాబాద్ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, స్థానిక కార్పొరేటర్ ఉమ, మాజీ కార్పొరేటర్ దామోదర్ హాజరై దర్గాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో గౌస్‌బాబా, వలీ మహ్మద్, ఎగ్బాల్ హైమద్, సలీమ్, మున్ను, సిరాజ్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు అభిప్రాయ సేకరణ

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన సమావేశం జరిగింది. సమావేశంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కాలనీ ప్రజలందరు సుముఖత వ్యక్తం చేశారు. వేద పండితులు పోలోజు భాస్కరాచారీ హాజరై ఉత్సవ ప్రతినిధులతో కలిసి స్థలపరిశీలన చేశారు. మార్చి 3న మరోసారి సమావేశమై తేదీలు ప్రకటిస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ, దేవులపల్లి దయాకర్, సత్యనారాయణ, కర్నే రవీందర్, పసునూరి కోటేశ్వర్, పస్తం భిక్షపతి, కందికొండ మోహన్, విజయ్, కత్తి సాంబయ్య, బిల్లా ప్రభాకర్, ఎల్లగౌడ్, సదానందం, శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

పండ్ల పంపిణీ



కాశిబుగ్గ : హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వరంగల్ ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆదివారం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్రంలోని మానసిక వికలాంగులు, అనాథలతో మాట్లాడి మానసిక ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'మెపా' జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీని ఎన్నుకుంటున్న పులి దేవేందర్

కాజీపేట అర్బన్ : హనుమకొండ జిల్లా ముదిరాజ్ ఎంప్లాస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) నూతన కమిటీని ఆదివారం కాజీపేట కార్యాలయంలో ఎన్నుకున్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నూతన కమిటీ అధ్యక్షుడిగా నూనె శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా అమ్మగారి శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షులుగా సార సతీష్, గోనెల విజేందర్, జాయింట్ సెక్రటరీగా దండు గంగాధర్, అంబటి కుమార్‌లను ఎన్నుకున్నారు.

రైతులను కాల్చి చంపడం దురదృష్టకరం



కరీమాబాద్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న రామస్వామి, తదితరులు

ఖిలా వరంగల్: దేశానికి అన్నం పెట్టే రైతన్నలను కాల్చిచంపడం దురదృష్టకరమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతన్నలపై అమానుషంగా పోలీసులు జరిపిన కాల్పులతో ఐదుగురు మృతి చెందడాన్ని నిరసిస్తూ ఆదివారం వరంగల్ కరీమాబాద్ రోడ్డుపై సీఐటీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తుంటే నిరంకుశంగా రైతులపై హర్యానా, పంజాబ్ సరిహద్దు పోలీసులు విచక్షణారహితంగా రైతులపై కాల్పులు జరిపారని, కాల్పుల్లో ఐదుగురు రైతులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వెనకాల మోడీ హస్తం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి, యాకూబ్‌పాషా, యాదగిరి, మహబూబ్ , సదానందం, రాజ్‌కుమార్, ఇస్మాయిల్, పెంటయ్య, జహీదా, జుబేదా, మార్గం కిరణ్,ఎల్లమ్మ, బాలు, మహేష్, నగేష్, కైలాసం, వైకుంఠం పాల్గొన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు

- అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్‌రెడ్డి



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్‌రెడ్డి

ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతో పాటు ఏకాగ్రతను పెంపొందించుకుంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం ఖిలావరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని టీఎస్ఎస్పీ కృష్ణవేణి హైస్కూల్‌లో పాఠశాల చైర్మన్ పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బి. సత్యనారాయణ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కమాండెంట్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో నిరాశ, నిస్పృహ, నిస్సహాతలోనుకాకుండా ప్రణాళిక ప్రకారం చదివి విజయం సాధించాలన్నారు. పరీక్ష రాసేముందు రాత్రి ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా నిద్రించాలన్నారు. పరీక్షలో అత్యధికశాతం ఉత్తీర్ణత సాధించి గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకురావాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, ఆటపాట కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

విద్యారణ్యపురి: తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం హనుమకొండ జిల్లా శాఖ సమావేశం ఆదివారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం బాధ్యులు మిద్దెపాక ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిట్యాల బాబు, ఉపాధ్యక్షులుగా సింగారపు అయిలయ్య, మాదాసి నవీన్‌కుమార్, కె దేవయ్య, వేలేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల అర్జున్, సంయుక్త కార్యదర్శులుగా సాంబరాజు, కె ప్రతాప్. ఎం.సురేష్, ఎం.పద్మారావు, కె సునీల్, కోశాధికారిగా చాణక్య ఎన్నికయ్యారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా గోవిందర జాక్, సాంస్కృతిక కార్యదర్శులుగా కె.సదానందం, ఎ కరుణాకర్, కార్యవర్గసభ్యులుగా అరెపల్లి శ్రీనివాస్, మేడి రాములు, జన్నుసాయిప్రసన్న, మేకల ప్రవీణ్, ఎన్నికయ్యారు. సమావేశంలో అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అయిలయ్య, ఎన్నికల పరిశీలకులుగా యాదగిరి, రవి పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం..

- ఇంటర్ పూర్తయి అర్ధ శతాబ్దం
- సుదీర్ఘకాలం తరువాత కలుసుకున్న స్నేహితులు



నాటి అధ్యాపకులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ 1972-74 బ్యాచ్ విద్యార్థులు

హన్మకొండ చౌరస్తా: వారందరూ ప్రముఖ వైద్యులు, ఇంజనీర్లు, రాజకీయ నేతలు, వ్యాపార దిగ్గజాలు. అయితేనేం ఒకప్పుడు విద్యార్థులే. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50 సంవత్సరాల క్రితం (1972–74 ఎంపీసీ, బైపీసీ బ్యాచ్) ఇంటర్మీడియట్ చదివారు. అయితే మనువలు, మనువరాళ్లతో గడపాల్సిన వయసులో విద్యార్థి దశ గుర్తుకొచ్చింది. ఇంకేముంది అనుకున్నదే తడువుగా ఆదివారం హనుమకొండలోని అశోకా కాన్ఫరెన్స్ హాల్‌లో కలుసుకున్నారు. నిమ్స్ మాజీ డైరెక్టర్ కందకట్ల మనోహర్ ప్రత్యేక చొరవతో సుమారు 60 మంది మిత్రులు ఒకే వేదికపై కలుసుకున్నారు. వృత్తిరీత్యా ఒక్కో చోట స్థిరపడిన వారందరూ ఒకేసారి కలుసుకోవడంతో భావోద్వేగానికి లోనయ్యారు. ఆలింగనం చేసుకుని నాటి రోజులను నెమరువేసుకున్నారు. ఇప్పటి కుటుంబ పరిస్థితులను తెలుసుకుని కష్టాల్లో ఉన్న స్నేహితులకు అండగా ఉండాలని ముక్తకంఠంతో నిర్ణయించుకున్నారు. నాటి అధ్యాపకులు కాత్యాయినీ, బలరాం, సువార్త, సోమిరెడ్డి, జనార్దన్‌రావు తదితరులను సన్మానించారు. ఈ సమ్మేళనంలో డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ నీలం సంపత్‌కుమార్, శ్రీధర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, సుమారు 60 మంది పాల్గొన్నారు.


యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాలి



సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవిస్తున్న దయాకర్

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాలని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కేయూ కెమిస్ట్రీ విభాగం రిటైర్డ్ ఆచార్యులు గాదె దయాకర్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈనెల 24న హైదరాబాద్‌లో సీఎంను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ప్రస్తుత వీసీల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వెంటనే ఉన్నత విద్యకు న్యాయం చేయాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అన్నివర్గాలపేద విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించినట్లు ఆదివారం ఆయన తెలిపారు. ఇక మూడు నెలల్లో యూనివర్సిటీల్లో వీసీల పాలన ముగియనుందని, త్వరలోనే నియమించబోయే వీసీలను సమర్థవంతులను, నిజాయితీతో పనిచేసేవారిని నియమించాలని సీఎంకు విజ్ఞప్తిచేసినట్లు దయాకర్ తెలిపారు.

ఎస్ఆర్ యూనివర్సిటీ ఇండ్ జీనియస్ కమిటీ ఎన్నిక



ఎస్ఆర్ యూనివర్సిటీ నూతన కమిటీ సభ్యులు

హన్మకొండ: ఇండ్ జీనియస్ ఎస్ఆర్ యూనివర్సిటీ శాఖను ఎన్నుకున్నారు. కమిటీని ఇండ్ జీనియస్ రాష్ట్ర కో కన్వీనర్ సంహిత్‌రెడ్డి, సహ సంఘటన కార్యదర్శి తోట లవన్ ప్రకటించారు. యూనివర్సిటీ అధ్యక్షుడిగా రిషి, కార్యదర్శిగా శ్యామ్, ఉపాధ్యక్షులుగా జి.సౌమ్య, కె.సంస్కృతి, ప్రణయ్, రాజు, జాయింట్ సెక్రటరీలుగా అక్షయ్, జి.అఖిల్, సాయి తేజస్విని, కె.శివాని, కార్యవర్గ సభ్యులుగా నల్లబెల్లి గౌతమి, సాందిరి చర్మిక, సాయివర్ధన్, అభినయ్, మహమ్మద్ హఫీజ్ పాషా, బాలికల ఇన్‌చార్జ్‌గా పావని, సలహాదారునిగా గోనె తనుశ్రీ, ఇంటర్న్‌షిప్ సెల్ ఇన్‌చార్జ్‌లుగా కె.సాత్విక, కోరే మనీషా, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లుగా బండి మౌనీషా, గబ్బర్ సింగ్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు.